

2లో

కానిస్టేబుల్ భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే కుందూరు నివాళి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 01 గురువారం సంపుటి : 28 సంచిక : 183

# మంత్రి లోకేష్ ఓఎస్డిగా ఆకుల వెంకటరమణ




- ఇప్పటి వరకు బద్వేల్ ఆర్డీవో గా విధులు
- వెంకట రమణ స్వగ్రామం మార్కాపురం

అగ్ని న్యూస్,అమరావతి: రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కు ఓ ఎస్ డి గా మార్కాపురం పట్టణానికి చెందిన ఆకుల వెంకటరమణ నియమితులయ్యారు. ఈయన ఇప్పటి వరకు కడప జిల్లా బద్వేల్ ఆర్డీవో గా విధులు నిర్వహిస్తున్నారు. దీనికి ముందు తూర్పు గోదావరి జిల్లా చింతూరు ప్రాంతంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పనిచేశారు. ఆ సమయంలో అక్కడ గిరిజనుల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ఎంతో కృషి చేశారు.అనంతరం కడప జిల్లా బద్వేల్ రెవెన్యూ డివిజన్ కు ఆర్డీవో గా సమర్థవంతంగా పనిచేసి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజల ప్రశంసలు పొందారు. ఆకుల వెంకటరమణ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన గ్రూప్ 1 పోటి పరీక్షలలో ప్రథమ స్థానం సాధించి యువతి,యువకులకు మార్గదర్శకంగా నిలిచారు.అంతేగాక ఈయన వారి తల్లిదండ్రులైన ఆకుల శ్రీరాములు లక్ష్మీ నరసమ్మ మోమెరియల్ ట్రస్ట్ పేరు మీద మార్కాపురం పట్టణంలో గ్రంధాలయాన్ని సొంతంగా స్థాపించి తద్వారా పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతీ, యువకులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేసి వారి అభిమానాన్ని పొందుతున్నారు. మంత్రి లోకేష్ ఓఎస్డిగా ఆకుల వెంకటరమణ నియమితులు కావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీ దాడుల్లో గాయపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటాం

- ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:మండలంలోని గుర్రపుశాల గ్రామంలో ఎన్నికల సమయంలో టీడీపీ వారి దాడిలో గాయపడ్డ బుక్కె నారాయణ కుటుంబాన్ని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్,మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పరామర్శించారు. బాధితులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పంపించిన 50 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కౌన్సిలర్లు రాక మునిసిపల్ సమావేశం వాయిదా

- ఛైర్మన్ టార్గెట్ గా వైకాపా కౌన్సిలర్ లు సమావేశానికి డుమ్మా



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం బుధవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేక సమావేశాన్ని వాయిదావేశారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ సిరాజ్ తప్ప మిగతావారు సమావేశానికి హాజరు కాకపోవడం చర్చనీయాంశం గా మారింది. ఇక తెలుగుదేశం పార్టీ నుండి 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ ఒక్కరు మాత్రమే హాజరు కావడం గమనించాల్సిన విషయం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు ఉండగా, 28 మంది సమావేశం రాకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మున్సిపల్ ఛైర్మన్ పై కినుక వహించిన కౌన్సిలర్లు సమావేశానికి రాలేదని వైసీపీలోని ఒక వర్గం ప్రచారం చేయడం గమనించొచ్చు. గత కొన్ని రోజులుగా ఛైర్మన్,పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తున్నారని, కౌన్సిలర్లను దగ్గర తీయకుండా కేవలం ఒకరిద్దరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని కౌన్సిలర్లు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొత్తం మీద ఛైర్మన్ చిర్లంచర్ల టార్గెట్ గాకౌన్సిలర్లు సమావేశానికి డుమ్మా కొట్టారని, దీని ద్వారా తమ శక్తిని చూపించాలనే

2లో

## కానిస్టేబుల్ భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే కుందూరు నివాళి

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలోని అనుములపల్లె గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్, సర్పంచ్ సోదరుడు శిరిగిరి రవి ఒంగోలులో విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి కుందూరు నాగార్జున రెడ్డి బుధవారం అనుములపల్లె లోని వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## కౌన్సిలర్లు రాక మునిసిపల్ సమావేశం వాయిదా

**మొదటి పేజి తరువాయి**

ఆలోచన చేశారని పార్టీలోని ఒకరిద్దరు నాయకులు చెబుతున్నారు. మొత్తానికి బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మున్సిపల్ సమావేశం, కౌన్సిలర్లు ఎవరు హాజరు కాకపోవడంతో వాయిదా పడడం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

## డి ఎల్ పి ఓ గా భాగ్యవతి బాధ్యతల స్వీకరణ



అగ్ని న్యూస్,మార్కాపురం: డివిజనల్ పంచాయతీ అధికారిగా వై .భాగ్యవతి బుధవారం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ మినిస్టీరియల్ సంఘం తరపున ఏపీఎన్జీవో అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ సెక్రటరీ వి.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా వారిని కలసి పూలబోకేతో అభినందించారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## ఎపిడి గా వచ్చేందుకు సిద్ధం అవుతున్న జలకళ దోపిడీ అధికారి ?

- గత ప్రభుత్వం లో దోపిడీ దారుడు ఇప్పుడు సచ్ఛీలుడవుతాడా?
- లక్షల్లో చేతులు మారనున్నట్లు సమాచారం



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)మార్కాపురం కేంద్రంగా ఉపాధి హామీ ఎపిడిగా పని చేసేందుకు ఒక అధికారి ఉవ్విళ్లూరుతున్నారు. ఇందుకోసం లక్షల్లో చేతులు తడిపేందుకు ఆ అధికారి సిద్ధమయ్యారు ఇప్పటికే ఉపాధి హామీలో పని చేస్తున్న దోర్నాలకు చెందిన ఒక చిన్న ఉద్యోగి ద్వారా అధికార పార్టీ నాయకులతో బీరసారాలు చేపడుతున్నట్లు సమాచారం ఈ అధికారి గతంలో ఇక్కడ ఏపిడిగా పని చేస్తూ జలకళ పథకంలో జలగ రక్తం తాగినట్టు,అవినీతి కి పాల్పడ్డారు గతంలో ఈ అధికారిపై అగ్ని అనేక కథనాలు ప్రచురించడంతో, ఉన్నతాధికారులు అతనిని ఇక్కడి నుండి బదిలీ చేశారు. అప్పట్లో ఆ అధికారి అవినీతిపై టిడిపి సైతం విమర్శలు గుప్పించింది. అయితే అదే అధికారి తిరిగి ఈ ప్రభుత్వం లో మార్కాపురంలోనే మరోసారి ఏపిడిగా పని చేసేందుకు పతక రచన చేయడం గమనించాల్సిన విషయం. ఇందుకు గాను దోర్నాల్లో ఒక సాంకేతిక సలహాదారుని, మీడియేటర్ గా పెట్టుకొని టిడిపి నాయకుల తోటి చర్చలు జరిపినట్లు వినికిడి. ఇందుకుగాను లక్షల్లో బేరం సెట్ చేసుకున్నట్లు సమాచారం. ఇక్కడి ఎపిడీ కార్యాలయంలో పనిచేసే ఒక ఒప్పంద ఉద్యోగి, టీఎల వద్ద నుండి పదివేల రూపాయల చొప్పున వసూలు చేసినట్లు తెలుస్తోంది. షాడో ఎపీడీ గా ఉన్న ఇతనిపై మరో రెండు రోజుల్లో విచారణ జరగనున్నట్లు సమాచారం.


## రిలయన్స్ మార్ట్ ను ప్రారంభించిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి




అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని భూపాల్ రెడ్డి పెట్రోల్ బంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రిలయన్స్ మార్ట్ ను పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆయన మాతృమూర్తి భాగ్య లక్ష్మమ్మ బుధవారం ప్రారంభించారు. రిలయన్స్ మార్ట్ ను ప్రారంభించేందుకు వచ్చిన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డికి, భాగ్యలక్ష్మమ్మకు రిలయన్స్ మార్ట్ నిర్వహకులు ఘన స్వాగతం పలుకుతూ ఆయనను సన్మానించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి రిలయన్స్ మార్ట్ ను ప్రవీణ్ కుమార్ రెడ్డి,భాగ్యలక్ష్మమ్మ ప్రారంభించారు.


అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## డీజీఆర్ ఫర్నిచర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని ఒంగోలు హైవేలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా పట్టణానికి చెందిన టిడిపి నాయకులు వేములపాటి చంటి నూతనంగా ఏర్పాటు చేసిన డీజీఆర్ ఫర్నిచర్స్ ను బుధవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీఆర్ ఫర్నిచర్స్ లో ని ఫర్నిచర్స్ ను పరిశీలించి కస్టమర్స్ వద్ద మంచి మన్నలను పొంది మరింత వ్యాపార అభివృద్ధి జరగాలని, వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు బిల్లా రమేష్, కమతం శ్రీనివాసులు, బద్రి బాష తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్సీ షాపులలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు




అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం లోని పలు ఫ్యాన్సీ షాపులలో బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎక్స్పైరి డేట్ అయిపోయిన ఫ్యాన్సీ వస్తువులు, షర్బత్ బాటిల్స్ ను గుర్తించి అధికారులు శాంపిల్స్ సేకరించారు. షాప్ లలో అనుమతులు లేకుండా నిత్యవసర సరుకులు అమ్మడంపై షాపు యజమానులకు నోటీసులు అందజేశారు.

## కస్తూరిబాలో మెరిట్ విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు పంపిణి



అగ్ని న్యూస్, కొమరోలు:పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రామ్ భూపాల్ రెడ్డి సేవలు ఎంతో అభినందనీయమని యం ఈ ఓ కే వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని రాజుపాలెంలో సమగ్ర శిక్ష శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధి బాలికావిద్యాలయాలందు(కెజిబివి) పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సర విద్యార్థులు గత మార్చి నెలలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత పొందారు. ఈ విధంగా ఆ పాఠశాలలో చదువు చున్న విద్యార్థులలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన వారికి జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రాచర్ల మండలం యడవల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ మార్కాపురం చిన్న వెంకటరెడ్డి పేరుమీద వారి కుమారుడు పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు నిరంతరము కృషి చేస్తున్న సేవలను భారత ప్రధాన మంత్రిచే ప్రశంసించబడి, విశిష్ట వ్యక్తిగా గుర్తించబడిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి విద్యార్థులలో స్ఫూర్తిని నింపి, మిగతా విద్యార్థులకు ప్రేరణగా ఉండేలా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలు,గిరిజన సంక్షేమ పాఠశాలలు, పేద విద్యార్థులు చదువుకునే కెజిబివిలో భాగంగా రాజుపాలెం లోని కెజిబివి కేంద్రంలో విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసాపత్రంలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొమరోలు మండల విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదవీ విరమణ చెందినప్పటికీ రామ్ భూపాల్ రెడ్డి పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా విద్యారంగంలో నిరంతరము చేస్తున్న సేవలు అసమానమైనవని కొనియాడారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేయడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ రోజ్ సులోచన, కెజిబివి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## డబ్ల్యూ హెచ్ ఆర్ ఓ యాక్టివిస్ట్ గా గుమ్మా రాజయ్య నియామకం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ న్యూ ఢిల్లీ చైర్మన్ యోగరాజ్ శర్మ ద్వారా డబ్ల్యూ హెచ్ ఆర్ ఓ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ గా యర్రగొండపాలెం కి చెందిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య నియామక పత్రం, గుర్తింపు కార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ డబ్ల్యూ హెచ్ ఆర్ ఓ ద్వారా పౌర హక్కులను కాపాడటం,బేటీ బచావో బేటీ పడావో , వికసిత్ భారత్, బాలికల సంరక్షణ, బాల కార్మికుల నిర్మూలన, ఎయిడ్స్, క్యాన్సర్ బాధితులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, వృద్ధులకు కళ్ల అద్దాలు, వికలాంగులకు వీల్ చైర్లు, పేద విద్యార్థులకు నోట్ బుక్స్ ఉచితంగా అందించడం పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ సంస్థ ద్వారా జరుగుతున్న సేవలకు ఆకర్షితుడనై,మరిన్ని సేవా కార్యక్రమాలు సమాజం వివక్షతకు, అన్యాయానికిగురవుతున్న వారికి చేయూతనివ్వడానికి ఇందులో సభ్యత్వం తీసుకున్నట్లు రాజయ్య తెలిపారు. ఈ అవకాశం కల్పించిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ డబ్ల్యూ హెచ్ ఆర్ ఓ చైర్మన్ యోగరాజ్ శర్మ కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ



అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గురువారం మార్కాపురం మండలానికి చెందిన 7088 పింఛన్లు 3,05,98,500 రూపాయలను ఆగస్టు 1వ తేదీన పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఓ మార్కాపురం తోట చందన తెలియజేశారు.సచివాలయ ఉద్యోగులందరూ  ఉదయం 6 గంటలకే వచ్చి ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేస్థారన్నారు. పింఛన్ల పంపిణీని 99 శాతం  ఒక్కరోజులోగా పూర్తి చేసి మిగిలిన పింఛన్లను ఆగస్టు 02వ తేదీన అందజేస్తామని వలస వెళ్లిన ప్రజలు గ్రామాలకు రావాలని కోరారు.సచివాలయ సిబ్బందికి అన్ని సూచనలు ఇచ్చామని యం పి డి ఓ తెలిపారు. ప్రజలు సచివాలయాలకు రాకుండా మీ ఇంటి వద్దనే పింఛన్లు అందుకోవాలని ఆమె కోరారు.

## మాజీ సైనికులు ఈసిహెచ్ఎస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు: బుధవారం నుండి  స్థానిక డి జి ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గిద్దలూరు కు (ఈ సి హెచ్ ఎస్ ఇన్ పానేల్డ్ హాస్పటల్) గా అనుమతి రావడం జరిగిందని మాజీ సైనికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కెప్టన్  జీ సి అంకన్న  తెలిపారు. బుధవారం స్థానిక హాస్పిటల్ లో సౌకర్యాన్ని కల్పించేకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నా వారు ఈ సి హెచ్ ఎస్ పి సి రెఫరల్ ఆర్డర్స్ ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పై విషయాన్ని తెలియని తోటి మాజీ సైనికులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదిరె కోటారెడ్డీ, యస్ వేణుగోపాల రావు, సిహెచ్ లక్ష్మన్ బాబు, ఏ రామ క్రిష్ణారెడ్డీ, లక్ష్మిరెడ్డి, ఎస్ ఏం హరినాధరెడ్డీ లు పాల్గొన్నారు.

# సుబ్బారావు సేవలు ప్రశంశనీయం



అగ్ని న్యూస్,పెద్దారవీడు: గొబ్బూరు ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం జి వి సుబ్బారావు రిటైర్మెంట్ సందర్భంగా పాఠశాలలో రంగారెడ్డి అధ్యక్షత ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో  యు టి ఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వేంకటేశ్వర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సుబ్బారావు 34 సం సేవలను అభినందించారు.నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చెయ్యడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు, మీడియం అమలు చెయ్యాలని ఈ సం 10 వ తరగతిలో  తెలుగు మీడియం అమలు చేసి తెలుగు మీడియం లో కూడా పరీక్షలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని ౦2 తంగతులకు రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని అప్పటి వరకు పిజి అర్హతలు గల ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. 117 జి ఓ రద్దు చేసి ప్రాథమిక పాఠశాలను కొనసాగించాలని, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నియమించే జూన్ వరకు అవసరమైన ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి ఇంకా అవసరమైన చోట విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు. తాకట్టులో ఉన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల పీ ఎఫ్, ఎ పి జి యల్ , జి ఐ ఎస్ ఖాతాల ఫ్రీ హోల్డ్ లో వుంచి లోన్లు, క్లోజర్లు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిలబస్ పై సమీక్ష చేసి సోషల్ సిలబస్ తగ్గించి,గణితం, భౌతిక శాస్త్రం, బయాలజీ సిలబస్ తగినంత పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఒద్దుల వీరారెడ్డి, డి వీరాంజనేయులు, జిల్లా కార్యదర్శులు, వెన్నా వెంకటరెడ్డి, ప్రభాకర్, శ్రీరాములు, పెద్దారవీడు మండల అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు.హెచ్ ఎం లు, యం ఈఓలు వివిధ మండలాల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



# క్షణికావేశంలో చేసే తప్పిదాలే నేరాలకు దారితీస్తాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు: క్షణికావేశంలో చేసే తప్పిదాలే నేరాలకు దారితీస్తాయని, కావున ఏమైనా సమస్య ఉంటే ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్  బి.మేరీ సారా దానమ్మ తెలిపారు. స్థానిక సబ్ జైలును బుధవారం  ఆకస్మికంగా తనిఖీ చేశారు.సబ్ జైల్లో ఉన్న ఖైదీలకు  అందుతున్న సౌకర్యాలు, ఆహారము, మెడికల్ వసతులు, మంచినీరు తదితర విషయాలు, వారిపై ఉన్న కేసుల వివరాలను తెలుసుకుని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సెషన్స్ కేసుల్లో ఉన్న విచారణ ముద్దాయిలను బెయిల్ కు అర్జీలు పెట్టుకోవలసినదిగా సలహా ఇచ్చారు. అనంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు లోన్యాయమూర్తి మాట్లాడుతూ  ఉద్రేకం లో ఆలోచన లేకుండా నిర్ణయాలు తీసుకోకూడదని హితవు పలికారు.వారు చేసిన తప్పులకు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆందోళన చెందుతారని, కనుక మీరు ప్రవర్తనను మార్చుకోవాలని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ వార్డెన్ పి.రవీంద్రనాథ్,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కె. రవి ప్రకాష్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు,జైలు సిబ్బంది, విచారణలో ఉన్న 12 మంది ఖైదీలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే  only soft copy

## శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం పాలకమండలి సమావేశం



అగ్ని న్యూస్, గిద్దలూరు:స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం లో బుధవారం దేవాలయ పాలకమండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాలయ పాలకమండలి రెండు సంవత్సరాల పదవీకాలం పూర్తయినందువలన నూతన కమిటీ ఎన్నుకొనుట గురించి, దేవాలయం యొక్క పై అంతస్తు స్లాబ్ ఆగస్టు నెలలో పూర్తి చేయు విషయములను చర్చించారు. ఆగస్టు 10న నూతన కమిటీ ఎన్నుకొనుటకు జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు, ఈ సమావేశానికి గౌరవ నిర్మాణ దాతలు అందరూ పాల్గొని, ఉత్సాహవంతులు, దేవాలయ కార్యక్రమం నిర్వహణ కొరకు పూర్తి సమయాన్ని కేటాయించే కృష్ణుడి భక్తులు పాలకమండలిలో ఎన్నికయ్యే విధంగా అందరూ చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ ఓ వెంకటయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్లా రమేష్ యాదవ్ ఆర్థిక కార్యదర్శి మొరస బాల గురవయ్య యాదవ్, ఉపాధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్, ముత్యాల ఎల్లయ్య యాదవ్, కుమ్మరి పాండు యాదవ్, గౌరవ సలహాదారులు డాక్టర్ బోనేని వేణుగోపాల్ యాదవ్, నంద్యాల శ్రీనివాసులు యాదవ్, దారం గురవయ్య యాదవ్,మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, చల్లా బాల నరసింహులు యాదవ్, నంద్యాల పీరయ్య యాదవ్ పాల్గొన్నారు.

## పగటిపూట గస్తీ కాస్తున్న పోలీసులు



అగ్ని న్యూస్ పొదిలి: జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పొదిలి పట్టణంలో పోలీసులు పగటిపూట గస్తీ నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఈవ్ టీజింగ్ గంజాయి, పేకాట వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, ఎస్సై కోటయ్య పర్యవేక్షణలో హెడ్ కానిస్టేబుల్ షాకీర్, కానిస్టేబుల్ నాయక్ లు బైక్ పై తిరుగుతూ ఎటువంటిసంఘటనలు చోటుచేసుకోకుండా గస్తీ నిర్వహిస్తున్నారు.



# 32 మద్యం బాటిళ్లు ధ్వంసం




అగ్ని న్యూస్,ఒంగోలు: ఒంగోలు రూరల్, సర్కిల్ పరిధిలోని సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, మద్దిపాడు పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ వర్గాల ప్రజల నుండి పట్టుకున్న 32 మద్య%శీ% బాటిల్స్ కేసులకు సంబంధించి మద్యం సీసాలను ఎస్పీ బీ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్ ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా స్టేషన్లో పరిధిలో వాటిని ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఎన్నికల అనంతరం పట్టుకున్నమద్యం బాటిళ్లు ధ్వంసం చేసి తగలబెట్టారు.సంతనూతలపాడు, మద్దిపాడు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా పట్టుబడిన మద్యం సీసాలను ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దేవకుమార్, మహేష్, బ్రహ్మనాయుడు, ఎస్ ఎన్ పాడు వీఆర్వో విజయలక్ష్మి, ఏ ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు శ్రీశైలానికి సీఎం చంద్రబాబు



అగ్ని న్యూస్, శ్రీశైలం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు ఆగష్టు 1న శ్రీశైలం రానున్న నేపథ్యంలో అందుకు సంబందించిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో నంద్యాల, కర్నూలు జిల్లాల నుంచి పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు, నాయకులు దోర్నాల మీదుగా శ్రీశైలం వెళ్తున్నారు. దీంతో దోర్నాల - శ్రీశైలం ఘాట్‌లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా దోర్నాల పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం డ్యాం ను పరిశీలించనున్నారు. ఇందుకోసం అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేస్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త. - ఎస్పీ దామోదర్




అగ్ని న్యూస్, ఒంగోలు :
వాట్సాప్లో వచ్చే ఏపీకే ఫైల్స్ పట్ల మొబైల్ వినియోగదారులు తస్మాత్ జాగ్రత్త అంటూ ప్రకాశం పోలీసులు హెచ్చరించారు. ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు సైబర్ నేరాల నియంత్రణపై దృష్టి సారించారు. ఈ మేరకు వారు విడుదల చేసిన ప్రకటన ఆధారంగా.. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేసి సైబర్ నేరాల బారిన పడవద్దన్నారు. ఏవైనా సైబర్ ఫిర్యాదులను 1930కు చేయాలని సూచించారు.



# డిప్యూటీ తాసిల్దార్ సన్మానించిన విఆర్ఓలు



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని తహశీల్దారు కార్యాలయంలో పదవి విరమణ చేయు చున్న డిప్యూటీ తహసీల్దార్ ఎఎంవివి సుబ్బారావు ని ఇన్చార్జి తహసీల్దార్ షేక్ ముస్తాక్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్జె. వెంకటయ్య,ఎలక్షన్ సీనియర్ సహాయకులు జి. భాస్కర్, విఆర్ఓ సంఘ జిల్లా అధ్యక్షులు వై. పి. రంగయ్య, తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు సుబ్బారావు (మల్లయ్య) సేవలను కొనియాడారు.




# ఏపీలో అక్టోబర్ 1 నుంచి నూతన లిక్కర్ పాలసీ

అగ్ని న్యూస్,అమరావతీ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త లిక్కర్ పాలసీ అమలు కోసంఅధికారులు ప్రాథమికంగా పలు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. బుధవారం సీఎంచంద్రబాబు ఎక్సైజ్ శాఖపై నిర్వహించనున్న సమీక్షలో కొత్త లిక్కర్ పాలసీ పై చర్చించనున్నారు. ప్రస్తుత మద్యం విధానం సెప్టెంబర్నెలాఖరు లోగా ముగుస్తుంది.దీంతో అక్టోబర్ 1 నాటికి కొత్త పాలసీని అమల్లోకి తెచ్చేలా అధికారులు సమాయత్తము అవుతున్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)